మారణాయుధాలతో మీర్‌పేటలో దాడి

ఏడుగురిపై కేసు నమోదు, ఐదుగురి అరెస్టు

బడంగ్‌పేట, మే 16: మీర్‌పేట పరిధిలోని లెనిన్‌నగర్‌లో నివసిస్తున్న ఓ ఇంటిపై మారణాయుధాలతో దాడిచేసి బీభత్సం సృష్టించారు. ఈ దాడిలో ఏడుగురు పాల్గొన్నట్టు గుర్తించిన పోలీసులు, ఐదుగుర్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పరారీలో ఉన్న మరో ఇద్దరి కోసం గాలిస్తున్నారు. బాధితుడు వెంకట్ జనసేన అధినేత పవన్ కల్యాణ్ వద్ద పర్సనల్ సెక్యూరిటీగా పనిచేస్తున్నాడని పోలీసులు తెలిపారు. మీర్‌పేట ఎస్ఐ సుధాకర్ కథనం ప్రకారం.. లెనిన్ నగర్‌కు చెందిన సరిత, వెంకట్ ఇంటిపై గురువారం రఘు, సంధ్య, రాజు, లక్ష్మమ్మ, యాదమ్మ కలిసి రాళ్లు, కత్తులు, గొడ్డళ్లతో దాడి చేశారు. ఇంట్లో ఉన్న సామగ్రిని ధ్వంసం చేశారు. సీసీ కెమెరాలను కూడా ధ్వంసం చేశారు. ఈ ఘటన స్థానికంగా భయాందోళనకు గురి చేసింది. విషయం తెలిసిన వెంటనే పోలీసులు రంగంలోకి దిగి, దర్యాప్తు చేపట్టారు. బాధితులు, దాడికి పాల్పడిన వారి నివాసాలు రెండు ఎదురెదురుగానే ఉంటాయి. అయితే, వెంకట్, సరిత కలిసి ఎదురింటి రఘును కొట్టారు. ఈ విషయం తెలుసుకున్న రఘు కుటుంబ సభ్యులు ఏడుగురు వెంకట్ ఇంటిపై దాడి చేసి బీభత్సం సృష్టించారు. కేసు నమోదు చేసిన పోలీసులు.. దాడికి పాల్పడిన వారిని గుర్తించి, ఏడుగురిపై హత్యాయత్నం నేరం కింద కేసు నమోదు చేశారు. వీరిలో రఘు, సంధ్య, రాజు, లక్ష్మమ్మ, యాదమ్మను అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. పరారీలో ఉన్న మరో ఇద్దరు నిందితుల కోసం గాలిస్తున్నారు. మీర్‌పేట పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

స్వీపర్లను డైరెక్టర్లుగా చేర్చి..

కంపెనీల రిజిస్ట్రేషన్.. వ్యాపారులు, అధికారులు కుమ్మక్కు

జీఎస్టీ కుంభకోణంలో మరికొంత మంది పాత్రపై పోలీసుల ఆరా..

సిటీబ్యూరో, మే 16 (నమస్తే తెలంగాణ): ఎలక్ట్రికల్ బైక్‌లకు కేంద్ర ప్రభుత్వం జీఎస్టీలో ఇచ్చే రాయితీలను ఆసరాగా చేసుకొని కొందరు వ్యాపారులు, జీఎస్టీ అధికారులు భారీ కుంభకోణానికి తెరలేపిన కేసులో మరికొంత మంది అధికారుల పాత్రపై సీసీఎస్ పోలీసులు ఆరా తీస్తున్నారు. కంపెనీల పేర్లు రిజిస్ట్రేషన్ చేసి, ఆ తరువాత ఎలక్ట్రికల్ బైక్‌లు తయారు చేస్తున్నట్లు, ముడిపదార్థాలు కొనుగోలు చేసినట్టు పేపర్లు తయారు చేశారు. అధికారుల సహకారంతో ఎలక్ట్రికల్ బైక్స్‌కు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే జీఎస్‌టీ రాయితీకి సంబంధించి రూ. 45.81 కోట్ల జీఎస్‌టీ రిఫండ్‌ను పొందారు. ఈ మోసానికి పాల్పడిన వ్యాపారులను, అందుకు సహకరించిన జీఎస్‌టీ అధికారులను 10 రోజుల కిందట సీసీఎస్ పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో మరికొంత మంది కంపెనీల డైరెక్టర్లు, అధికారుల పాత్రపై సీసీఎస్ పోలీసులు ఆరా తీస్తున్నారు.

డైరెక్టర్లకు రూ. 2 లక్షల జీతం..

వినర్థ్ ఆటోమొబైల్స్ ప్రై.లి. పేరుతో వేమిరెడ్డి రాజా రమేశ్‌రెడ్డి రూ.23,78,57,435, యోకో ఎలక్ట్రిక్ బైక్స్ సంస్థ పేరుతో నీరజ్ సక్జా రూ.8,46,81,674, క్రాక్స్ ఎలక్ట్రిక్ బైక్స్ పేరుతో ఇందర్ కుమార్ రూ.63,05,674, గ్రో మోర్ ఎలక్ట్రిక్ వెహికిల్స్ పేరుతో ఎం.గిరిధర్‌రెడ్డి, వినీల్ చౌదరీలు రూ. 2,86,81,400, అపెక్స్ ఎలక్ట్రిక్ బైక్స్ పేరుతో మరోసారి ఎం.గిరిధర్‌రెడ్డి, వినీల్ చౌదరీ రూ.3,09,08,304, సుప్రియ ఎలక్ట్రిక్ బైక్స్ పేరుతో సుప్రియ పాండే రూ.2,01,98,236, మ్యాగ్నమ్ ఎలక్ట్రిక్ బైక్స్ పేరుతో గౌరవ్ రూ. 4,95,63,048ల చొప్పున మొత్తం రూ.45 కోట్ల 81లక్షల 95వేల 771లను జీఎస్టీని రిఫండ్ రూపంలో కొల్లగొట్టి, ప్రభుత్వాన్ని మోసం చేశారు. వీరికి నల్గొండ డివిజన్ జీఎస్టీ డిప్యూటీ కమిషనర్ పీతల స్వర్ణ కుమార్, అబిడ్స్ సర్కిల్ స్టేట్ ట్యాక్స్ అసిస్టెంట్ కమిషనర్ కె.వేణుగోపాల్, మాదాపూర్-1 సర్కిల్ అసిస్టెంట్ కమిషనర్ పొదిల విశ్వకిరణ్, మాదాపూర్ సర్కిల్-2 డిప్యూటీ స్టేట్ జీఎస్టీ ఆఫీసర్ వేమవరపు వెంకటరమణ, మాదాపూర్ సర్కిల్-3 అసిస్టెంట్ కమిషనర్ మర్రి మహిత సహకరించారు. కేసు దర్యాప్తులో భాగంగా వ్యాపారులతో పాటు జీఎస్టీ అధికారులను సీసీఎస్ పోలీసులు అరెస్టు చేశారు. విచారణలో ఢిల్లీకి చెందిన ట్యాక్స్ కన్సల్టెంట్ చిరాగ్ శర్మ ఈ కుంభకోణానికి కేంద్ర బిందువుగా వ్యవహరించినట్లు వెల్లడయ్యింది. యూపీలో ఒక వ్యాపారి వద్ద నుంచి ఎలక్ట్రిక్ బైక్‌లకు సంబంధించిన ముడి సరుకులు కొనుగోలు చేసినట్టు ఇన్వాయిస్‌లు, అక్కడి నుంచి ఇక్కడకు ట్రాన్స్‌పోర్టు అయినట్లు వే బిల్లులు, పార్ట్ ఏ, పార్ట్ బీ ఫారాలు తయారు చేసుకున్నారు. వ్యాపారికి 18 శాతం జీఎస్‌టీ చెల్లించినట్లు ఇన్వాయిస్‌లను కూడా తయారు చేశారు. వాటన్నింటిని తీసుకొని.. జీఎస్‌టీ అధికారుల సహకారంతో జీఎస్‌టీ పోర్టల్‌లో అప్‌లోడ్ చేసి, 13 శాతం ప్రభుత్వం ఇచ్చే రాయితీని రిఫండ్‌గా పొందారు. మొదట ఒకటి రెండు కంపెనీల నుంచి రిఫండ్ పొందిన ఈ వ్యాపారులకు ట్యాక్స్ కన్సల్టెంట్ చిరాగ్ శర్మ అప్పన్నంగా ప్రభుత్వ సొమ్మును ఎలా కాజేయాలని దారి చూపించాడు. ఆ తరువాత చిరాగ్ శర్మ కూడా తాను సొంతంగా కంపెనీలను రిజిస్ట్రేషన్ చేయించాడు. అందులో తన కార్యాలయంలో పనిచేసే స్వీపర్లను డైరెక్టర్లుగా నియమించాడు. నెలకు రూ.2 లక్షల జీతం ఇచ్చే విధంగా ఒప్పందం చేసుకున్నాడు. ఇలా ఒకటి రెండు కంపెనీలలో ఇలాంటి డైరెక్టర్లను నియమించినట్లు దర్యాప్తులో వెల్లడయ్యింది. అలాంటి వాళ్లను కూడా పోలీసులు విచారించనున్నారు.

మల్కాజిగిరి పార్లమెంటు పరిధిలోని ఎల్బీ నగర్ అసెంబ్లీ సెగ్మెంట్‌కు సంబంధించిన ఓట్ల ఈవీఎంలను భద్రపర్చిన సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలోని స్ట్రాంగ్ రూమ్‌లు, బందోబస్తును అదనపు చీఫ్ ఎలక్టోరల్ అధికారి లోకేశ్ కుమార్, మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్, మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి గౌతమ్ పరిశీలించారు. ఎన్నికల ఫలితాలు వెలువడేవరకు స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్ఠ బందోబస్తును ఏర్పాటు చేయాలని, ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అధికారుల వెంట ఎల్బీ నగర్ జోనల్ కమిషనర్, ఏఆర్ఓ పంకజ తదితరులు ఉన్నారు. - ఎల్బీనగర్, మే 16

ట్యాంక్‌బండ్‌పై ప్రమాదం..

పల్సర్ బైక్‌ను ఢీకొట్టిన కారు.. యువకుడి మృతి

కవాడిగూడ, మే 16: ట్యాంక్‌బండ్‌పై వేగంగా దూసుకొచ్చిన ఓ కారు అదుపుతప్పి పల్సర్ బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువకుడు మృతి చెందాడు. దోమలగూడ పోలీసుల కథనం ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన ఎం.కార్తిక్ (21) కారు డ్రైవర్. ప్రస్తుతం కర్మన్‌ఘాట్‌లో ఉంటున్నాడు. గురువారం రాత్రి పల్సర్ బైక్‌పై యూసఫ్‌గూడ నుంచి అంబర్‌పేట వైపు వెళ్తున్నాడు. ట్యాంక్‌బండ్‌పైకి రాగానే దారి తప్పి సికింద్రాబాద్ వైపు వెళ్తుండగా.. సికింద్రాబాద్ నుంచి వస్తున్న కారు ట్యాంక్‌బండ్‌పై ఉన్న విజయ ఐస్‌క్రీం పార్లర్ వద్ద ఢీ కొట్టింది. దీంతో అతడి తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే గాంధీ దవాఖానకు తరలించగా.. కార్తిక్ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. బైక్ వెనుక ఉన్న మధుకు స్వల్ప గాయాలు కావడంతో గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్ పరారీలో ఉన్నాడని, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

డీసీఎం, ఆటో ఢీ.. ఆటో డ్రైవర్ మృతి

మేడ్చల్, మే 16 : డీసీఎం, ఆటో ఢీకొన్న ఘటనలో ఆటో డ్రైవర్ మృతి చెందాడు. ఈ ప్రమాదం మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం నివాసి ఉప్పల నాగరాజు గురువారం మేడ్చల్ ప్రాంతానికి ట్రాలీ ఆటో తీసుకొని వచ్చాడు.

పని ముగించుకొని తిరిగి మేడ్చల్ చెక్‌పోస్ట్ మీదుగా గండిమైసమ్మ దారిలో వెళ్తుండగా.. ఎదురుగా వచ్చిన డీసీఎం ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఆటో ముందు భాగం పూర్తిగా ధ్వంసమై, డ్రైవర్ నాగరాజు ఇరుక్కుపోయాడు. స్థానికులు, వాహనదారులు శ్రమించి, అతడిని బయటకు తీశారు. అయితే, తీవ్రంగా గాయపడ్డ అతడు కొద్ది సమయానికి మృతి చెందాడు. ప్రమాద ఘటనతో ట్రాఫిక్ స్తంభించింది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దవాఖానకు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

ఆధారాలు చూపిస్తే.. నగదు విడుదల చేస్తాం

ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రాస్

సిటీబ్యూరో, మే 16 (నమస్తే తెలంగాణ): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు జిల్లాలో 201 కేసుల్లో రూ.50 వేలకు మించి, ఆధారాలు లేకుండా తరలిస్తున్న రూ.8,48,65,710 నగదును సీజ్ చేసినట్టు జిల్లా ఎన్నికల అధికారి, కమిషనర్ రోనాల్డ్ రాస్ తెలిపారు. ఈ నగదుకు సంబంధించిన కేసులను జిల్లా గ్రీవెన్స్ కమిటీకి (డీజీసీ) సిఫారసు చేశామన్నారు. 192 కేసులకు చెందిన రూ.5.93 కోట్లను డీజీసీ ద్వారా విడుదల చేసినట్లు తెలిపారు. సీజ్ చేసిన నగదులో రూ.10 లక్షలకు మించి పట్టుబడిన ఆరు కేసులకు సంబంధించి రూ. 1,88,86,938లను ఐటీ, కమర్షియల్ ట్యాక్స్ శాఖలకు పంపినట్టు చేసినట్లు పేర్కొన్నారు. ఆదే విధంగా, మూడు కేసుల్లో రూ. 66, 49,000లను ఐటీ శాఖ సీజ్ చేసినట్లు పేర్కొన్నారు.

ఇంకుడు గుంతల నిర్మాణంపై ప్లంబర్లకు శిక్షణ

సిటీబ్యూరో, మే 16 (నమస్తే తెలంగాణ): ఇంకుడు గుంతల నిర్మాణంపై ప్లంబర్లకు జలమండలి ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించింది. జూబ్లీహిల్స్‌లోని రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ థీమ్ పార్కులో గురువారం జరిగిన ఈ శిక్షణా కార్యక్రమంలో 30 మంది పాల్గొని, శిక్షణ పొందారు. జలమండలి, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, సీడీఎంఏ ఆధ్వర్యంలో ఇంకుడు గుంతల నిర్మాణంపై శిక్షణ ఇస్తున్నామని, గత నెలలో వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కూడా శిక్షణ పొందారని, ఇంకుడు గుంతల ప్రత్యేకాధికారి జాలా సత్యనారాయణ తెలిపారు. ఇంకుడు గుంతల నిర్మాణం, ప్రాముఖ్యం, విలువను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించామన్నారు. ప్లంబర్లు పనికి వెళ్లిన ప్రదేశంలో అక్కడ ఇంకుడు గుంత లేకపోతే.. ముందుగా ఇంకుడు గుంత గురించి వివరించి.. ఆ తర్వాతే పనిచేస్తామంటూ.. ఈ సందర్భంగా ప్లంబర్లతో ప్రతిజ్ఞ చేయించారు.

దత్త పుత్రికను తీసుకెళ్లడం చట్టవిరుద్ధమే

శిశు సంక్షేమ కమిటీ చర్యను తప్పుబట్టిన హైకోర్టు

హైదరాబాద్, మే 16 (నమస్తే తెలంగాణ): దత్తత తీసుకున్న బాలికను నిబంధనలకు విరుద్ధంగా సంరక్షణ పేరుతో తీసుకెళ్లడం చట్టవిరుద్ధమేనని హైకోర్టు స్పష్టం చేసింది. తక్షణం బాలికను అప్పగించాలని ఆదేశించింది. తన రెండున్నరేండ్ల దత్త పుత్రికను మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధీనంలోకి తీసుకోవడాన్ని సవాలు చేస్తూ హైదరాబాద్ మలక్‌పేటకు చెందిన అరుణ్ కుమార్ గుప్తాతోపాటు బాలిక తల్లిదండ్రులు హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై జస్టిస్ సుజయ్ పాల్, జస్టిస్ జె.శ్రీనివాసరావులతో కూడిన ధర్మాసనం గురువారం విచారణ జరిపింది. 2021, జులై 27న చట్టప్రకారం బాలికను అరుణ్ కుమార్ దత్తత తీసుకున్నారని, ఇద్దరు అధికారులు 'బాల రక్షకులు'గా చెబుతూ.. మరో ఇద్దరు కానిస్టేబుళ్లతో వచ్చి బాలికను తీసుకెళ్లారన్నారు. బాలికను అప్పగించడంతోపాటు రూ.10 లక్షల పరిహారం ఇప్పించాలని కోరారు. ప్రభుత్వ న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. చట్టవిరుద్ధంగా బాలిక అరుణ్ కుమార్ వద్ద ఉన్నదన్న ఫిర్యాదు మేరకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వాదనలను విన్న ధర్మాసనం.. మహిళా శిశు సంక్షేమశాఖ అధికారులు చెబుతున్న నిబంధనల ప్రకారం చర్యలు లేవని పేర్కొంది. చట్టప్రకారం చర్యలు తీసుకోవడానికి ఈ ఉత్తర్వులు అడ్డంకి కానుంది.. పరిహారంపై జోక్యం చేసుకోలేమని, చట్టప్రకారం సివిల్ కోర్టును ఆశ్రయించవచ్చంటూ విచారణను ముగించింది.

ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్.. ఎన్నికల ఫలితాలను వెల్లడించొద్దు: హైకోర్టు

అవిశ్వాస తీర్మానానికి అనుమతి

హైదరాబాద్, మే 16 (నమస్తే తెలంగాణ): కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం అమలును నిలిపివేసేందుకు హైకోర్టు నిరాకరించింది. అవిశ్వాస తీర్మానం అమలుకు సమావేశం నిర్వహించవచ్చని, అయితే ఫలితాలను ప్రకటించరాదని స్పష్టం చేసింది. అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడానికి గాను ఏప్రిల్ 27న కలెక్టర్ ఇచ్చిన నోటీసును ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ సవాల్ చేసిన పిటిషన్‌ను జస్టిస్ సి.వి.భాస్కర్‌రెడ్డి విచారించారు. అవిశ్వాస తీర్మానం అమలు తర్వాత ఫలితాలు వెల్లడించే అవకాశం ఉన్నదని, అందువల్ల అవిశ్వాస తీర్మానంపై సమావేశం కాకుండా స్టే ఇవ్వాలని పిటిషనర్ లాయర్ కోరారు. దీనిపై ప్రభుత్వ న్యాయవాది స్పందిస్తూ, అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ చేతులు ఎత్తే విధానంలో ఉంటుందన్నారు. కోర్టు ఉత్తర్వులకు అనుగుణంగా ఫలితాలను వెల్లడిస్తామని చెప్పారు. వాదనల తర్వాత న్యాయమూర్తి స్టే ఉత్తర్వుల జారీకి నిరాకరించారు. కౌంటరు దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించారు. విచారణను జూన్‌కు వాయిదా వేశారు.

ఇంటి స్థల వివాదంపై హైకోర్టుకు జూ.ఎన్టీఆర్

డీఆర్‌టీ ఉత్తర్వులు సవాల్ చేస్తూ పిటిషన్

విచారణ జూన్ 6కు వాయిదా వేసిన హైకోర్టు

హైదరాబాద్, మే 16 (నమస్తే తెలంగాణ): జూబ్లీహిల్స్ హౌసింగ్ సొసైటీలోని 681 చదరపు గజాల ఇంటి స్థల వివాదంపై డీఆర్‌టీ (రుణ వసూలు ట్రిబ్యునల్) గతంలో వెలువరించిన తీర్పును రద్దు చేయాలంటూ తెలుగు సినీ హీరో జూనియర్ ఎన్టీఆర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. డీఆర్‌టీ ఉత్తర్వులు ఏకపక్షంగా ఉన్నాయని, వాటని కొట్టేయాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌ను గురువారం జస్టిస్ సుజోయ్ పాల్, జస్టిస్ జె.శ్రీనివాస్ రావులతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించింది. జూనియర్ ఎన్టీఆర్ న్యాయవాది విజ్ఞప్తి మేరకు పూర్తి వివరాలు సమర్పించేందుకు గడువు మంజూరు చేసింది. డీఆర్‌టీ ఇచ్చిన డాకెట్ ఆర్డర్ ఇవ్వడానికి గడువు కావాలని లాయర్ కోరడంతో విచారణను జూన్ 6కు వాయిదా వేసింది. వారం తర్వాత మరో వెకేషన్ బెంచ్ విచారణ చేసేలా ఉత్తర్వులు ఇవ్వాలని న్యాయవాది కోరగా.. అందుకు హైకోర్టు నిరాకరించింది. జూన్ 3లోగా డాక్యుమెంట్లు అందజేయాలని స్పష్టం చేసింది. 2003లో సుంకు గీత తదితరుల నుంచి ఎన్టీఆర్ ఈ భూమిని కొనుగోలు చేశారు. 2007లో చట్టప్రకారం అన్ని అనుమతులు పొందిన తర్వాతే ఇంటిని నిర్మించారు. 2012లో సర్ ఫేస్ యాక్ట్ ప్రకారం ఎస్‌బీఐ డీఆర్‌టీ నుంచి అనుమతులు పొంది.. ఆ భూమి తమదంటూ నోటీసులు జారీ చేసింది. 2013 తర్వాత మరికొన్ని బ్యాంకులు నోటీసులు జారీ చేశాయి. దీన్ని సవాల్ చేస్తూ ఎన్టీఆర్ డీఆర్‌టీలో పిటిషన్ దాఖలు చేయడంతోపాటు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు బ్యాంకులతో పాటు సుంకు గీత, తదితరులపై కేసు నమోదు చేశారు. రుణాల విషయాలను చెప్పకుండా భూమిని విక్రయించినట్లు విచారణలో బయటపడింది. మరోవైపు విచారణ చేపట్టిన డీఆర్‌టీ బ్యాంకులకే ఆ భూమిపై హక్కులు ఉంటాయని చెప్పింది. ఎన్టీఆర్ భూమి కొనుగోలు చేసే నాటికే అది తనఖాలో ఉన్నదని పేర్కొంది. డీఆర్‌టీ ఉత్తర్వులను సవాల్ చేస్తూ ఎన్టీఆర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. డీఆర్‌టీ డాకెట్ ఆర్డర్ కాపీని అందజేస్తామని.. సమయం కావాలని పిటిషనర్ న్యాయవాది కోరడంతో ధర్మాసనం విచారణను జూన్ 6వ తేదీకి వాయిదా వేసింది.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

మ్యారేజ్‌బ్యూరో

★ప్రభాకర్‌రెడ్డి మ్యాట్రిమోని ద్వారా రెడ్డి వధూవరుల పరిచయ వేదిక 2/6/24న సెంట్రల్ బ్యాంక్ కాలనీ కమిటీ హాల్, సెంట్రల్ బ్యాంక్ కాలనీ, L.B. నగర్, Hyd నందు కలవు. ఫోన్: 9391198332, 9059430595. NT-333851

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-328125

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-328144

PLOT FOR SALE

★కే।। 9 లక్షలకే DTCP అప్రూవ్డ్ ప్లాట్లు నియర్ వంగపల్లి/బీబీనగర్ & ఘట్‌కేసర్ HMDA ప్లాట్లు కలవు. మీ పిల్లల భవిష్యత్తుకై ఇప్పుడే కాల్ చేయండి. 9666703666. NT-320393

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్టుతో 40 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-327828

LAND FOR SALE

★శ్రీశైలం హైవేలో 12 ఎకరాలు DTCP లేఅవుట్ LP No. వచ్చింది మార్కెటింగ్‌కు ఇవ్వబడును. అడ్వాన్స్ రూ।।లు కంపల్సరీ ఉంటుంది. 9177619716. NT-328341

★సాగర్ హైవే ఫేసింగ్ వెంచర్‌కు అనుకూలమైన జోన్‌లో 2 ఎకరాలు మరియు 4 ఎకరాలు & 11.5 ఎకరాలు కలవు. సంప్ర: 9701253555. NT-339504

HOUSE FOR SALE

★New Maruthi Nagar, Dr. A.S. Rao Nagar, ECIL, House for Sale in 323 sq. yds, East Face, 25' Feet Road, @ 2 Cr. Ph: 9959151595. NT-328136

COMMERCIAL FOR SALE

★Commercial 1st Floor Abids 3528 Sft. Attached Men/Women Rest Rooms. Most Suitable for BPO. Chance Deal. Rs. 5,299/- Sft. clr. Title, No dedicated parking. 9948350002. NT-328338

COMMERCIAL SPACE FOR SALE

★Commercial BIT Opp MICROSOFT DATA CENTER, 2420.Sqyds 22000/- per. Sqyd. on Parigi Road Highway Facing Shadnagar, Negotiable on spot Registration. Ph: 9000579090/9154187556 NT-328149

WANTED



★L.B.నగర్ ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆఫీస్ నందు లేడీ రిసెప్షనిస్ట్, లేడీ టెలీకాలర్లు, మార్కెటింగ్ టీం లీడర్లు కావలెను. మంచి జీతం + కమీషన్ ఇవ్వబడును. Ph: 9440499532 / 8096403602. NT-327629

WANTED

★ACCOUNTANTS/ Assistants, Graduates/ CA Articles with Exp in Tally, GST, Income Tax. M/F Salary 10-25k. Murthy & Sastry Narayanaguda Metro Pillar B-1176, Hyd. telikepalli2001@rediffmail.com. Ph: 9396549089 NT-327805

★రియల్ ఎస్టేట్ సంస్థ కొరకు సొంత కారు ఉండి, మా కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు అనుభవము కల్గిన వారికి ఇదే మా ఆహ్వానం. సంప్రదించండి: 7981217883. NT-339501

★Required Qualified & Experienced Lady Teachers for SAV HIGH SCHOOL (EM) Anantha Saraswathi Nagar East Anand Bagh. Contact: 9985645292, 9701264412. NT-327615

★Wanted Marketing Team associates to sell Plots, Flats Villas in Hyderabad & Mumbai Highway. No Salary, Good Commission Monthly Bonazas. Hard work interest Serious people only call: 7416613247, 9394853247. NT-327623

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ ఉప్పల్ నందు మార్కెటింగ్ చేయుటకు టీమ్ లీడర్స్ / ఎగ్జిక్యూటివ్స్ / టెలికాలర్స్ అర్జెంటుగా కావలెను. మంచి కమీషన్ & ఇన్సెంటివ్స్ కలవు. 7702282121 / 9966411131. NT-328117

JOBS

★R.T.C X రోడ్స్ అశోక్‌నగర్ బాయ్స్ హాస్టల్ వంట శాలలో వంట మనుషులుగా & హెల్పర్స్‌గా స్త్రీ/ పురుషులు కావలెను. మంచి జీతం, ఉచిత వసతి+ భోజనం. ఫోన్: 9949338350. NT-328150

BUSINESS OFFER

★ఫ్రాంచైసీ తీసుకోండి లేదా ఒకసారి పెట్టుబడి పెట్టి ప్రతిరోజు లాభాలు పొందవచ్చు అగ్రిమెంట్ కలదు ఆఫీస్ అడ్రస్ నాగోల్ ఎక్స్ రోడ్: 9381721590. NT-339503

CHANGE OF NAME

★It is for general information that I, SYEDA AZIZUNNISA HUMERA, D/o SYED WAJID ALI, W/o MOHAMMAD ABDUL MUQEETH, R/o 16-9-683, Flat No. 314, Happy Homes Apartments, Beside Agriculture Office, Old Malakpet, Hyderabad-500036, declare that the name of mine has been wrongly written as SYEDA AZIZUNNISAN HUMERA in all my Educational Certificates. The actual name of mine is SYEDA AZIZUNNISA HUMERA which may be amended accordingly NT-328344

★It is for general information that I, MOHAMMAD ABDUL MUQEETH, S/o MOHAMMAD ABDUL WAHEED, R/o 16-9-683, Flat No. 314, Happy Homes Apartments, Beside Agriculture Office, Old Malakpet, Hyderabad-500036, declare that the name of my father has been wrongly written as MOHAMMAD WAHEED in all my Educational Certificates, Passport. The actual name of my father is MOHAMMAD ABDUL WAHEED which may be amended accordingly. NT-328344

★I, Jyothi Gundeti W/o. Udaya Kumar Gundeti R/o. H.No.5-98/168, Block A, Lane-2, Siddarth Enclave, Patelguda, Sangareddy District, Telangana State-502319 have corrected/ changed my name from Jyothibai Kolanu to "JYOTHI GUNDETI" for all my records purposes NT-5751

CHANGE OF NAME

★I, Udaya Kumar Gundeti S/o. Ravinder Kumar R/o. H.No.5-98/168, Block A, Lane-2, Siddarth Enclave, Patelguda, Sangareddy District, Telangana State-502319 have corrected/ changed my name from Udaya Kumar to "UDAYA KUMAR GUNDETI" for all my records purposes NT-5752

★I, KALLAPU VISHWA MADHU S/o CHANDRA SHEKER, R/o H. No: 1-119, Shainpally Village Bijinepally Mandal, Nagarkurnool District, T.S.Changed My name from, K.MADHU, to KALLAPU VISHVAMADHAU, the both names are alone, and accepted above names. NT-334201

★I, indukuri dhanaraju, S/o. I.Sahadeva Raju, R/o. H.No. 8-496, New Brahmin Street, Ravulapalem, East Godavari, AP-533238. I Change the my son name from Indukuri Surya Deva Prasada Raju to Indukuri Dev Varma NT-327637

★I, Kallakuri Kasi Viswanadh S/o Kallakuri Gopala Krishna Murthy Changed my name as Kallakuri Kasiviswanath S/o Kallakuri Gopala Krishna Murthy NT-97347

★I, DEVOJI GOVINDAMMA, H.No. 1-17/4, Kothur Village, Kandukur Mandal, Ranga Reddy District,, Changed My Name As KANNOJU MADHAVI ALIYAS GOVINDAMMA W/o. SUDHAKAR NT-333853

★I, KUCHI VENKATESH UMESH S/o. K.M. VENAKTESH, R/o: 4-2-611/6, Mahakali Temple Lane, Ramkote, Hyd, TS-001, I have changed my name FROM KUCHI VENKATESH UMESH KUMAR TO UMESH KUCHI VENKATESH NT-334201

LOST

★I, SAMBA SHIVA RAO ARISHA S/o Late. A.Venkata Swamy H.No. 6-42/9, Plot No.17, Ganda Reddy Nagar, Main Road Badangpet, Balapur Mandal, RR District, Pin: 500058, Telangana. Lost my Passport at Balapur 'X' road, Passport number: G2082775. If Found Please Call: 9985771851 NT-327637

★I, Mangalapally Kashyap Kumar S/o. Mangalapally, Sreeramulu, R/o. H.No. 3-6-381/1, Krishna Nagar, Bahadurguda, L.B Nagar, RR Dist., I have lost my Original Regd. Gift (Settlement) Deed Document bearing No. 2099/1995 while travelling from L.B Nagar to ChintalKunta on 11-05-2024. If anybody found pl. cont: 7993564529. NT-333852

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

Cell: 9848077857

చిక్కడపల్లి, సికింద్రాబాద్ : 9182777202
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

కుళ్లిపోయిన చికెన్!

కాలం చెల్లిన ఆహార పదార్థాలు

జూబ్లీహిల్స్‌లో బార్, పబ్ నిర్వాహకులపై ఫుడ్ సేఫ్టీ అధికారుల చర్యలు

సిటీబ్యూరో, మే 16, (నమస్తే తెలంగాణ): ఆహార నాణ్యతా ప్రమాణాలు పాటించని పలు పబ్‌లు, హోటల్ నిర్వాహకులపై ఫుడ్ సెఫ్టీ విభాగం అధికారులు చర్యలు చేపట్టారు. గురువారం జూబ్లీహిల్స్‌లోని పలు పబ్‌లు, బార్‌లలో అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. జూబ్లీహిల్స్‌లోని 36 డౌన్‌టౌన్ బ్రూ పబ్‌లో రూ. 4 లక్షల విలువ చేసే స్నేహ చికెన్, మష్రూమ్, సోయాసిస్ సాస్, నార్ చికెన్ సాసింగ్ పౌడర్ వంటివి గడువు ముగిసిన ఆహార పదార్థాలుగా గుర్తించారు. కొన్ని ఆహార ప్యాకెట్లపై సరైన లేబులింగ్ లేకపోవడం, డస్ట్‌బిన్లకు మూత లేకుండా ఉన్నాయని గుర్తించి చర్యలు తీసుకున్నారు. దీంతో పాటు జూబ్లీహిల్స్‌లోని మకౌవ్ కిచెన్ అండ్ బార్‌లో రూ. 4,970ల విలువ గల స్నేహ చికెన్, బుల్ డాగ్ వెజ్, ఫ్రూట్ సాస్, మాలాస్ ఆరెంజ్ మార్మాలాట్, ఫిష్ సాస్, జీడిపప్పు ప్యాకెట్లు, ఫంగస్ సోకిన జీడి పప్పు , ఇతర గడువు తీరిన ఆహార పదార్థాలను గుర్తించి, చర్యలు తీసుకున్నారు. జూబ్లీహిల్స్‌లోని నేచురల్స్ ఐస్‌క్రీమ్ సెంటర్‌లో సరైన లేబుల్, ఎలాంటి సర్టిఫికెట్ లేకుండా వ్యాపారం చేస్తున్నట్లు గుర్తించి, వారిపై చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

గాంధీ మార్చురీలో కుళ్లిన శవాలు..

దుర్వాసనపై పరిసర కాలనీవాసుల ఫిర్యాదు

బన్సీలాల్‌పేట, మే 16 : గాంధీ మార్చురీలో కుళ్లిన మృతదేహాల నుంచి వస్తున్న దుర్వాసన భరించలేకపోతున్నామని, తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ పద్మారావునగర్‌లోని అభినవనగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు మొరపెటుకున్నారు. ఈ మేరకు కాలనీ అధ్యక్షుడు రాజేశ్ గౌడ్, చంద్రపాల్‌రెడ్డి గురువారం గాంధీ ఆస్పత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ వినయ్‌శేఖర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. భరించలేని దుర్వాసనతో కాలనీవాసులందరూ ఇబ్బంది పడుతున్నారని, ఇంట్లో ఉండలేకపోతున్నామని పేర్కొన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూడాలని వారు కోరారు. 2004లో గాంధీ ఆస్పత్రి ప్రారంభించిన సమయంలో కూడా తాము మార్చురీ ఏర్పాటును వ్యతిరేకించామని వివరించారు. ఆ తరువాత హైకోర్టును కూడా ఆశ్రయించడం జరిగిందని తెలిపారు. అప్పటికే నిర్మాణం పూర్తి అయ్యిందని, దుర్వాసన రాకుండా చర్యలు తీసుకుంటామని గాంధీ ఆస్పత్రి అధికారులు హామీ ఇచ్చారని గుర్తించారు. తరచూ ఏసీ పాడవడం, ఫ్రీజర్లు పనిచేయకపోవడంతో తీవ్రమైన దుర్వాసన వస్తున్నదని వారు తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహాలతోనే సమస్య

- సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.రాజారావు

పోలీసులు గుర్తు తెలియని మృతదేహాలను తీసుకొచ్చి మార్చురీలో భద్రపరుస్తారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మూడు రోజుల పాటు మార్చురీలో భద్రపరచాల్సి ఉంటుంది. అప్పటికే అవి కుళ్లిపోయిన స్థితిలో ఉండి, దుర్వాసన వస్తుంటాయి. వాటి వల్లనే ఈ సమస్య వస్తున్నది. ఫ్రీజర్లలో పెట్టినా వాసన ఆగదు. వాటి కోసం నగర శివారు ప్రాంతంలో ప్రత్యేకంగా ఓ మార్చురీని ఏర్పాటు చేయాలని గతంలో పలుమార్లు ప్రభుత్వాన్ని కోరాం. ప్రస్తుతం సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాము. గాంధీ ఆస్పత్రి మార్చురీలో 59 ఫ్రీజర్ బాక్స్‌లు ఉన్నాయి. అందులో కేవలం 25 మాత్రమే నిత్యం వినియోగంలో ఉంటాయి. మిగిలినవి ఖాళీగానే ఉంటాయి. ప్రస్తుతం 8 ఫ్రీజర్లు రిపేరులో ఉన్నాయి.

గాంధీ ఆస్పత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ వినయ్ శేఖర్‌కు వినతిపత్రం అందజేసిన కాలనీవాసులు

మల్కాజిగిరి కార్పొరేటర్ అరెస్టు..!

రిగ్గింగ్ పేరుతో వీడియో వైరల్

సీసీఎస్ సైబర్‌క్రైమ్ ఠాణాలో కేసు

మల్కాజిగిరి, మే 16: మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్‌ను హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. అయితే, బీజేపీ కార్పొరేటర్ శ్రవణ్‌ను గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేశారంటూ సోషల్ మీడియాలో హల్‌చల్ అయ్యింది. ఈ వివరాలిలా ఉన్నాయి.. విష్ణుపురికాలనీలో ఉన్న కార్పొరేటర్ శ్రవణ్ కార్యాలయానికి సాయంత్రం 6 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు వచ్చారు. కార్యాలయంలోకి వెళ్లి బలవంతంగా శ్రవణ్‌ను బయటకు తీసుకొచ్చి, వాహనంలో ఎక్కించుకొని వెళ్లారు. ఈ దృశ్యం సీసీ కెమెరా విజువల్స్ ద్వారా బయటకు వచ్చింది. ఆ విజువల్స్ చూసిన ప్రజలు శ్రవణ్ కిడ్నాప్ నిజమేనని భావించారు. అయితే, చివరకు హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. ఇటీవల బహదూర్‌పురకు చెందిన ఒక పోలింగ్ బూత్‌లో రిగ్గింగ్ జరుగుతున్నదనే ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. అది ఇక్కడిది కాదని, దానిని ఉద్దేశపూర్వకంగానే శ్రవణ్, మరికొందరు కలిసి వైరల్ చేసినట్లు తేలడంతో అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. దీనిపై అధికారులు ఇంకా స్పందించలేదు.

బూటు విసిరింది ఫసియుద్దీనే..

సీపీకి, బోరబండ పోలీసులకు బీఆర్ఎస్ నేతల ఫిర్యాదు..

జూబ్లీహిల్స్, మే16: బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ రోడ్‌షోపై బూటు విసిరింది కార్పొరేటర్ బాబా ఫసియుద్దీనేనని బీఆర్ఎస్ నేతలు నగర పోలీసు కమిషనర్‌కు, బోరబండ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 9న ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బోరబండ సైట్-3 కాలనీలోని హైటెక్ హోటల్ మీదుగా రోడ్ షోగా వెళ్తుండగా దాడి జరిగింది. ఈ ఘటనకు సంబంధించి బీఆర్ఎస్ నేతలు సాక్ష్యాలను, వీడియోలను పోలీసులకు అందజేశారు. బోరబండ పోలీసులు ఈ ఘటనలో బాబాఫసియుద్దీన్ విసిరిన షూ స్వాధీనం చేసుకోవడంతో పాటు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేట్టారు.